

అనుదినం.. జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
08 పేజీలు | సోమవారం 20 నవంబర్ 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్ మూడుముక్కలవ్వడం ఖాయం

- తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు
- మీట్ ది ప్రెస్‌లో కాంగ్రెస్ నిజామాబాద్ అర్బన్ అభ్యర్థి షబ్బీర్ అలీ



5లో...

కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలే

- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్
- కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలి
- నాగిరెడ్డిపేట్ మండలంలో ఎన్నికల ప్రచారం

2లో...



సర్కారు బడిలో సమస్యలు

- సరిపడా మరుగుదొడ్లు కరువు
- తాగునీటి సౌకర్యం లేదు
- విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన

నవతెలంగాణ-రామారెడ్డి

ప్రభుత్వ పాఠశాలలు సమస్యలకు నిలయంగా మారుతున్నాయి. కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా చాలా పాఠశాలల్లో సరైన మరుగుదొడ్లు లేవు. ప్రధానంగా తాగునీటి సౌకర్యం లేదు. తద్వారా విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు, ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు తల్లిదండ్రులు పంపించాలంటే ఆందోళన చెందే పరిస్థితులు నెలకొంటున్నాయి. క్రమంగా విద్యార్థుల సంఖ్య తగ్గి, హాజరు శాతం లేక కొన్ని ప్రభుత్వ పాఠశాలలు మూసివేతకు గురవుతుండగా.. మరికొన్ని పాఠశాలలు నామమాత్రంగా కొనసాగుతున్నాయి.



తరగతి గదుల సమస్యలతో చెట్ల కింద చదువులు

8లో...

జుక్కల్ బాద్‌షా ఎవరో..?

ముమ్మరంగా మూడు పార్టీల అభ్యర్థుల ప్రచారం

- పార్టీల్లోకి ప్రజల చేరికలు
- అంచనాకు అందని గెలుపోటమి

నవతెలంగాణ-మద్నూర్

కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంలో బాద్‌షా ఎవరో అభ్యర్థులకు అంచనాలు తెలియని పరిస్థితి నెలకొంది. జుక్కల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి ఈ మూడు పార్టీల అభ్యర్థులు ప్రచారం కోసం ఎక్కడికి వెళ్లినా జనాలు మూడు పార్టీల్లో చేరికలు ముమ్మరంగా కనిపిస్తున్నాయి. పార్టీల్లో ప్రజల చేరికలతో బాద్‌షా ఎవరనేది అంచనాలు తెలియని పరిస్థితి నెలకొంది.

8లో...



ఎన్నికల ప్రచార హోరు.. పెండ్లిళ్ల జోరు

- వీడియో, ఫొటోగ్రాఫర్, బ్యాండ్‌మేళాలకు డిమాండ్

6లో...

నీ భవితకు నీ ఓటే కీలకం

- ప్రజాస్వామ్య విజయానికి ఓటే రక్షగా నిలుస్తుందని
- కలెక్టర్ జితేష్ వి పాటిల్
- ప్రముఖ రచయిత యెనిశెట్టి గంగాప్రసాద్ రచించిన ఓటు గేయాలు పుస్తకం ఆవిష్కరణ

2లో...



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్, తదితరులు

హోరెత్తుతున్న ఎన్నికల ప్రచారం

- ఓటర్లను ఆకట్టుకోవడానికి జోరుగా ప్రచారాలు
- మేనిఫెస్టోలను వివరిస్తూ ఎదుటి పార్టీపై విమర్శలు
- ఏ పార్టీ ప్రచారమైన భారీగా మహిళల తరలింపు
- జోరుగా వలసలు

నవతెలంగాణ-బోధన్

బోధన్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. నాయకులు, ఆయా రాజకీయ పార్టీల అభ్యర్థులు ఉదయం ఎనిమిది గంటలకు గ్రామాలలో ప్రచారం చేయడానికి సిద్ధమవుతున్నారు. గ్రామాలలో ముఖ్య కార్యకర్త ఇంటి వద్ద కానీ, పార్టీ ఆఫీసులో కానీ జనాలను సమీకరించి గ్రామాలలో ప్రచారాన్ని తీసుకెళ్తున్నారు. రాజకీయ పార్టీలు వారు అమలు చేసే మేనిఫెస్టోను వివరిస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నికల ప్రచారానికి నాయకుల వెంట కార్యకర్తలు, మహిళలు అధిక



సంఖ్యలో ఉండేలా చూసుకుంటున్నారు. ప్రచారానికి వచ్చిన వారికి రోజుకు 200 నుంచి 300 రూపాయల వరకు డబ్బులు చెల్లిస్తున్నట్లు సమాచారం. దాంతో ప్రచారం అనగానే మహిళలు వెంటనే లీడర్ల వద్దకు చేరుకుంటున్నారు.

8లో...

మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే

- నేను లోకల్.. ఆశీర్వదించండి
- జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే
- పెద్దకొడప్‌గల్ మండలంలో ఎన్నికల ప్రచారం

2లో...



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలే

- ఎల్లారెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి జాజాల సురేందర్

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్(లింగంపేట్)

కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే గ్రామాలలో మళ్లీ కరెంట్ కష్టాలు మొదలవుతాయని ఎల్లారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జాజాల సురేందర్ అన్నారు. ఆదివారం కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట్ మండలంలోని బొల్లారం, పల్లెబోగుడా తాండ, మెల్ల కుంట తండా, బెజగం చెరువు తండా గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గూండా రాజకీయాలు చేస్తున్నారని, గాంధారి మండలం గండివేట్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులను కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తితో పొడిచి తీవ్ర గాయాలు చేశారన్నారు. జరగబోయే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందుతుందనే భయంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో బీఆర్ఎస్ పార్టీ నాయకులపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గతంలో లేని విధంగా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచేందుకు గుండా రాజకీయాలను ప్రారంభించిందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. ప్రజలకు సేవ చేయాలని మంచి మనసున్న వారి సేవ చేస్తారని ప్రజలు గుర్తించి ప్రజలకు సేవ చేసే సరైన వ్యక్తిని ఎంచుకొని ఓటు వేయాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా గెలిస్తే ప్రతి రేషన్ కార్డు ఉన్న మహిళకు ప్రతినెల సౌభాగ్యలక్ష్మి పథకం కింద 3 వేల రూపాయలు అందజేస్తుందన్నారు. 4వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్‌ను ప్రభుత్వం అందిస్తుందన్నారు. బొల్లారం గ్రామంలో బీడీ కార్మికులకు పింఛన్లు రానివారికి తప్పకుండా అందరికీ బీడీ కార్మిక పింఛన్లు అందజేస్తామన్నారు. అలాగే పోడు భూముల పట్టాలు రాని వారికి కూడా పోడు భూముల పట్టాలను ఇస్తామన్నారు. బొల్లారం, ఇతర తండాల భూములను సస్యశ్యామలం చేసేందుకు తాండూర్ గ్రామ శివారులో మంజీరా నది వద్ద లిఫ్ట్ ఏర్పాటు చేసి సాగునీరు సరఫరా చేస్తామన్నారు. భారతదేశానికి అన్నం పెట్టే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి చేశారన్నారు. తాను ఎల్లప్పుడూ స్థానికంగా ఉండి ప్రజలకు నిరంతరం సేవలందిస్తానని, ప్రతి ఒక్కరూ కారుగుర్తుకు ఓటు వేసి తనను మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కాశీ నారాయణ, జెడ్పిటిసిల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఉన్నారు.

గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-ఎడపల్లి

త్వరలో జరగనున్న బోధన్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి మండలంలోని ధర్మారం, వడ్డేపల్లి, జంలం, పోచారం, నెహ్రూనగర్ గ్రామాలలో గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించార. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పై గ్రామాలలో సుదర్శన్‌రెడ్డి ప్రజలతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అధిష్టానం మేరకు ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆయన వెంట ఎడపల్లి కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, జిల్లా నాయకులు ఎడపల్లి మాజీ వైస్ ఎంపీపీ బిళ్ళ రామ్మోహన్, నెహ్రూనగర్ సర్పంచ్ అమానుల్లా షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

పోటాపోటీగా పార్టీల ప్రచారం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలో ఆయా గ్రామాల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్ పోటాపోటీన ఆదివారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా పార్టీల మేనిఫెస్టోను, గతంలో చేసిన అభివృద్ధిలను వివరిస్తూ తమకే ఓటు వేయాలని ఆయా పార్టీలు ఓటర్లను కోరారు. గొల్లపల్లిలో పాల మల్లేష్, రెడ్డి మల్లేష్, లేగల మైపాల్, చందర్ నాయక్, సర్మన్‌నాయక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గుండా రాజకీయాలు సిగ్గు చేటు

నవతెలంగాణ-సదాశివనగర్

కాంగ్రెస్ పార్టీ గుండా రాజకీయాలు సిగ్గు చేటని బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు బాలిపెల్లి మహేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బి.ఆర్.ఎస్ కార్యలయం వద్ద ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. శనివారం రాత్రి గాంధారి మండలం గండివేట్ కత్తిపోట్లను తీవ్రంగా ఖండించారు. ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో జరగాలని, రౌడీయిజం ఓట్లు పడవన్నారు. ఎంపీ ఎన్నికలకు ఎమ్మెల్యే ఎన్నికలకు తేడా ఉంటుందని సూచించారు. మదన్‌మోహన్‌కు ఎంపీ ఎలక్షన్ తెలుసు ఎమ్మెల్యే ఎన్నికలు తెలియవని అన్నారు. సురేందర్‌ను ప్రజలు సానుభూతితో గెలిపించారని గుర్తుచేశారు. కార్యక్రమంలో కమలాకర్‌రావు, భూంరెడ్డి, బీరయ్య, నర్సింలు, సాయగౌడ్, సాగర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, కుమ్మరి రాజయ్య, పెసరు సాయిలు, రాజయ్య, కొమ్ము సాయిలు, మంగలి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

నీ భవితకు నీ ఓటే కీలకం

- ప్రజాస్వామ్య విజయానికి ఓటే రక్షగా నిలుస్తుందని
- కలెక్టర్ జితిష్ వి పాటిల్
- ప్రముఖ రచయిత యెనిశెట్టి గంగాప్రసాద్ రచించిన ఓటు గేయాలు పుస్తకం ఆవిష్కరణ

నవతెలంగాణ-కామారెడ్డి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్, తదితరులు

రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఓటు విలువను గుర్తించి సమాజ భవిష్యత్తును నిర్ణయించే ఓటు ప్రజాస్వామ్యానికి పునాది లాంటిదని, ప్రజాస్వామ్య విజయానికి ఓటే రక్షగా నిలుస్తుందని ఓటును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కామారెడ్డికి చెందిన ప్రముఖ రచయిత యెనిశెట్టి గంగాప్రసాద్ ఓటరు చైతన్య కార్యక్రమంలో భాగంగా రచించిన నీ భవితకు నీ ఓటే కీలకం, ఓటు గేయాలు అనే పుస్తకాన్ని కవులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. యెనిశెట్టి గంగాప్రసాద్ రాసిన పుస్తకంలోని ప్రతి గేయం అందరినీ ఆలోచింపజేసే విధంగా ఓటుపై చైతన్యం తెచ్చే విధంగా ఉందని అన్నారు. ఇలాంటి రచనలు సమాజానికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

పుస్తక రచయిత యెనిశెట్టి గంగా ప్రసాద్ మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేయడానికి ఈ పుస్తకం రాసినట్టు తెలిపారు. ఈ పుస్తకం ద్వారా ప్రజలలో ఓటు హక్కుపై చైతన్యాన్ని కలిగిస్తానని అన్నారు. ఈ సందర్భంగా మంచి పుస్తకాన్ని అందించిన పుస్తక రచయితను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్, సీనియర్ సిటిజన్ ఫోరం ప్రధాన కార్యదర్శి రాజన్న, ప్రముఖ కాలమిస్టు డాక్టర్ జి.లచ్చయ్య, డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ పివి నరసింహం, తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్, ప్రధాన కార్యదర్శి అల్లిమోహన్ రాజ్, ఉపాధ్యక్షులు మంద పీతాంబర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం

- జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎదురుగట్ల సంపత్ గౌడ్

నవతెలంగాణ-లింగంపేట్

త్వరలో జరిగే ఎన్నికల్లో ఎల్లారెడ్డిలో బి ఆర్ ఎస్ జెండా ఎగరవేస్తామని జాజాల సురేందర్ గెలుపు ఖాయమని జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని కోమటిపల్లి, పోతాయిపల్లి, అన్నారెడ్డిపల్లి, కెసిపేట, సురాయపల్లి, ఒంటరిపల్లి గ్రామాల్లో మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలు అందజేశారు. నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టారని ఆయన అన్నారు. దళితబంధు, బీసీబంధు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా, పింఛన్లు, రైతుబంధు, రైతుబీమా, 24 గంటలు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు.

ప్రజల తమ అమూల్యమైన ఓటును కారుగుర్తుకు ఓటేసి జాజాల సురేందర్‌ను రెండోసారి గెలిపించాలని ఓటర్లకు సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రమేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన యువత

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని వీరన్నగుట్ట గ్రామంలోని బిజెపి పార్టీకి చెందిన పలువురు యువకులు సర్పంచ్ రాజు బైండ్ల, రఫిక్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ ఫలాలకు ఆకర్షించి ఈ పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇమ్రాన్, ఇబ్రహీం, గుంజే గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే

- నేను లోకల్.. ఆశీర్వదించండి
- జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే
- పెద్దకొడప్‌గల్ మండలంలో ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మళ్లీ అధికారంలోకి వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే అన్నారు. ఆదివారం మండలంలోని జగన్నాథ్‌పల్లి గ్రామం నుంచి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హన్మంత్ షిండే మాట్లాడుతూ.. 'నేను జుక్కల్ లోకల్.. మీ బిడ్డను. నన్ను జుక్కల్ ప్రజలు ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలపించాలి' అని కోరారు. జుక్కల్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్, బిజెపి పార్టీలకు ఇక్కడి అభ్యర్థులు దొరకడం లేదని దీంతో ఇతర జిల్లాల వ్యక్తిని ఇక్కడ తీసుకువచ్చి నాపై పోటీలో దించుతున్నారని విమర్శించారు. నేను లోకల్ మీ బిడ్డను అందుకే నా ఉద్యోగానికి రాజీనామా చేసి జుక్కల్ ప్రజల సేవ కొరకు రాజకీయాల్లో వచ్చాను. మీకు సేవ చేసే అదృష్టం ఇక్కడి ప్రజలు కల్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు రాష్టంలో ఉన్న ప్రతి ఒక్కరికీ దక్కాయని అన్నారు. 'తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు మీ గ్రామంలో అభివృద్ధి ఎలా ఉండే. రాష్టం ఏర్పడిన తర్వాత అభివృద్ధి ఎలా జరిగిందో మీకందరికి తెలిసిన విషయమే.' అని అన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

కాంగ్రెస్ పార్టీ 40 సంవత్సరాలు అధికారంలో చెయ్యని అభివృద్ధి పనులు ఇప్పుడు చేస్తామంటే కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. తనను జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి మండల ప్రజలు మూడు సార్లు ఓట్లు వేసి గెలపించిన ఘనత మీదేనని అన్నారు. 4వ సారి కూడా తనను భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కండే రావు పటేల్, కోఆప్షన్ మెంబర్ జాఫర్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు గుండెరావు పటేల్, యూత్ మండల ప్రెసిడెంట్ రమేష్, ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

• కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన మంత్రి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

బాల్కొండ నియోజకవర్గంలోని వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆదివారం మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వేల్పూర్ మండలం కుకునూర్ గ్రామ కాంగ్రెస్ వాది, గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్, వార్డు మెంబర్ దుర్గేన రాము, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరి గులాబీ కండువా కప్పుకున్నారు. మోర్తాడ్ మండల కేంద్రానికి చెందిన పద్మశాలి సంఘం సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పాలెం గ్రామానికి చెందిన కుర్మ సంఘం సభ్యులు, గోన్ గొప్పుల గ్రామానికి చెందిన ఎస్టీ తండా యువకులు, వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామానికి చెందిన యువకులు, భీంగల్ మండలం సంతోష్ నగర్ తండా గ్రామ పంచాయతీ గిరిజన సోదరులు, మహిళలు, భీంగల్ పట్టణ కేంద్రానికి చెందిన రజక సంఘం యువకులు సభ్యులు మంత్రి ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలన్నారు. ఇంటింటికి వెళ్లి గ్రామంలో జరిగిన అభివృద్ధిని ఓటర్లకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


మంత్రి సమక్షంలో పలువురు చేరిక

ఏకగ్రీవ తీర్మానం.....

వేల్పూర్ మండల కేంద్రానికి చెందిన ఆర్య వైశ్య సంఘం సభ్యులు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని ఆదివారం వేల్పూర్ లోని స్వగృహంలో కలిసి మద్దతు ప్రకటించారు. ఈ శాసనసభ ఎన్నికల్లో మంత్రి ప్రశాంత్ రెడ్డికి మద్దతు తెలుపుతూ చేసిన ఏకగ్రీవ తీర్మానం కాపీని మంత్రి కి అందజేశారు.

వాహనాల తనిఖీ


కారును తనిఖీచేస్తున్న పోలీసులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా నిజామాబాద్ జిల్లాకు పోలీస్ అబ్జర్వర్‌గా వచ్చిన మేఘాలయ రాష్ట్రానికి చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి రితురాజ్ రవి నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం లోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ ఆధ్వర్యంలో ఖిల్లా రోడ్డులో అడిషనల్ డీసీపీ జయరాం, ఒకటో పట్టణ ఇన్స్పెక్టర్ విజయబాబు, పట్టణ సిఐ నరహరి, సౌత్ సిఐ వెంకటనారాయణ, నార్త్ సిఐ సతీష్ తదితరులు వాహన తనిఖీలు నిర్వహించారు. సీఐలకు ఎస్ఐలకు ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బందికి పోలీస్ అబ్జర్వర్ రితురాజ్ రవి ఐపీఎస్ పలు సూచనలు చేశారు.

గెలిపిస్తే సేవ చేస్తా

• అర్బన్ అభ్యర్థి దండి సబ్బని లత

నవతెలంగాణ-కంఠేశ్వర్

సామాజిక ఉద్యమకారిణిని గెలిపిస్తే అర్బన్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తానని నిజామాబాద్ అర్బన్ అభ్యర్థి దండి సబ్బని లత అన్నారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నామ్ దేవ్ వాడ, సుభాష్ నగర్,పాముల బస్తీ, హమాల్ వాడి, బ్యాంక్ కాలనీ, కంఠేశ్వర్‌లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ నుండి ఎమ్మెల్యే గెలిపిస్తే అర్బన్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించి నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని వాగ్దానం చేశారు. అర్బన్ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న ప్రధాన అభ్యర్థులంతా కోట్లాది రూపాయల ఖర్చుతో గెలవాలనే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఒక సాధారణ మహిళగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని అన్నారు. తనను గెలిపించడం ద్వారా సాధారణ ప్రజలు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉంటుందని, ప్రజాస్వామ్య విలువలకు ప్రాధాన్యత ఏర్పడుతుందని ఆమె అన్నారు. కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ పార్టీ-బీఎల్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్, బిఎల్ పి జిల్లా కన్వీనర్ కె.మధు, నగర నాయకులు టి.రాజు బహుజన లెఫ్ట్ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ స్లిప్పుల పంపిణీపై జాప్యం

• బిఎల్ఓల తీరుపై ఆర్‌డిఓ ఆగ్రహం

నవతెలంగాణ-లింగంపేట్

గ్రామాల్లోని బిఎల్ఓలు ఓటర్ స్లిప్పుల పంపిణీలో జాప్యం చేయకూడదని ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్ అన్నారు. ఆదివారం లింగంపేట్ మండలంలోని బోనాల్ పోలింగ్ బూత్ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం బిఎల్వోల పనితీరు పరిశీలించారు. గ్రామస్థాయిలో పిఎల్ఓలు పనితీరు బాగా లేదన్నారు. ఓటర్ల స్లిప్పుల పంపిణీలో బిఎల్ఓలు జాప్యం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రతి ఓటర్‌కు ఓటర్ సిప్పులను ఖచ్చితంగా అందించాలన్నారు. అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

బాజిరెడ్డి గెలుపు కోసం మహిళల ఇంటింటి ప్రచారం


ప్రచారం చేస్తున్న మహిళలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ రూరల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా బీఆర్ఎస్ మహిళలు నడుం బిగించారు. ఆదివారం ఇందల్ వాయి మండలంలోని ఎల్లారెడ్డి పల్లి, తిర్మన్‌పల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు పులి వసంత ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, ఈసారి నూతనంగా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రవేశ పెట్టే పథకాలను ప్రజలకు, మహిళలకు వివరించారు. ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గత పదేళ్లుగా రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నారని తెలిపారు. కారు గుర్తుకే ఓటు వేసి రూరల్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ను భారీ మెజార్టీతో గెలి పించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా నాయకులు బొడ్డు రామవ్వ డీకొండ జయ, బొడ్డు లక్ష్మి, మంగలి కళావతి, లలిత, సుమలత, మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ బూత్‌ల పరిశీలన

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

గుండారంలోని 10,11,12,13 సమస్యాత్మక పోలింగ్ బూత్‌లను ఎన్నికల పరిశీలన అధికారి గౌతమ్ సింగ్ పరిశీలించి సరియైన ఏర్పాట్లు చేసి కింది స్థాయి సిబ్బందికి తగు సూచనలను చేశారు. కార్యక్రమంలో నిజామాబాద్ గ్రామీణ మండల రెవెన్యూ అధికారి అనురోదు తదితరులు పాల్గొన్నారు.


పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్న అధికారులు

పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం

• కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని త్రియంబక్‌పేట్ తండ గ్రామ మాజీ సర్పంచ్ రంజిత్ నాయక్ తనయుడు, మూడు గ్రామాల ఆలయ కమిటీల చైర్మన్ రాజు నాయక్ ఆదివారం కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ రూరల్ అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నిజామాబాద్ రూరల్‌లో ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో, ఆరు గ్యారంటీలపై సంతృప్తి చెంది కాంగ్రెస్ లో చేరుతున్నారని, చేరిన వారందరికీ కాంగ్రెస్ పార్టీ లో సముచిత స్థానం కల్పిస్తామని డాక్టర్ భూపతి రెడ్డి అన్నారు. గెలుపు కోసం తనవంతు కృషి చేస్తానని రాజు నాయక్ తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇందల్ వాయి మండల అధ్యక్షులు మోత్యారి నవీన్ గౌడ్, క డిసిసి డెలిగేట్ సుధాకర్, ఎన్‌డిసిసిబి డైరెక్టర్ కోరట్ పల్లి ఆనంద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, కర్ర మోహన్, ఎన్ఎస్‌యుఐ రూరల్ కన్వీనర్ ఆశిష్, కాంగ్రెస్ నాయకులు వెంగల్, రతన్ సింగ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు

భూపతిరెడ్డి ప్రచారానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్‌పల్లి మండలంలోని ఆరేపల్లి గ్రామంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ సభ్యులు 11వేల రూపాయలు, లంబాడి సాయిలు 11వేల రూపాయలు, చిరంజీవి 10వేల రూపాయలను నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డికి ఆదివారం ఎన్నికల ప్రచార ఖర్చుల నిమిత్తం తమవంతు సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారం కోసం ఆర్థిక సహాయం అందజేయడం ఎన్నటికీ మరిచిపోలేనిదని అన్నారు. సహాయం చేసిన వారందరికీ హృదయపూర్వక కతజ్ఞతలు తెలిపారు.


ప్రచారానికి ఆర్థిక సహాయం అందజేత

ఇందిరాగాంధీ చేసిన సంస్కరణలతోనే

ప్రపంచంలో దేశానికి గుర్తింపు

• ఇందిరా గాంధీకి ఘన నివాళ్లు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ అలీ షబ్బీర్, కర్ణాటక మంత్రివర్యులు జమీర్ అహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ హందాన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ చేసిన సంస్కరణలు, దీర్ఘకాలిక ఆలోచనలు ఈనాడు దేశం ప్రపంచ స్థాయిలో నిలవడానికి కీలకంగా మారాయని అన్నారు. రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ లాంటి నిర్ణయాలతోపాటు దేశంలో పంటల ఉత్పత్తిని పెంచడానికి హరిత విప్లవం, పేదరిక నిర్మూలనరే గరీబీ హటావో నినాదం, 20 సూత్రాల పథకం లాంటి ప్రజాకర్షక పథకాలు చేపట్టి దేశ ప్రజల అభ్యున్నతికి, దేశం అభివృద్ధి చెందే ఆలోచనలు చేసిందని అన్నారు. యువకులు ఆమె ఆలోచనలను ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని వారన్నారు. కార్యక్రమంలో రత్నాకర్, రాంభూపాల్, జావేద్ అక్రమ్, సంతోష్, విజయలక్ష్మి, పంచరెడ్డి చరణ్, బొబ్బిలి రామకృష్ణ, విజయ్ పాల్ రెడ్డి,ఈసా, ఏజాస్, రాజు, సకినల శివ కుమార్, వరుణ్ పాల్గొన్నారు.


ఇందిరా గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

రైతులకు, గృహాలకు ఉచిత విద్యుత్

- 500వందలకు గ్యాస్, 2లక్షల రూణమఫీ • ఆరు గ్యారంటీలపై మొదటి సంతకం.. • చెప్పడం కాదు.. చేసిచూపుతాం
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూపతి రెడ్డి.. • బోనాలు, మంగళహారతులతో ఘన స్వాగతం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, గతంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలకు మాయ మాటలు చెప్పి లోబర్చుకునే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి వారి మాటలను నమ్మవద్దని, నిరుద్యోగులకు ఎలాంటి లాభం చేకూర్చకుండా కల్వకుంట్ల కుటుంబమే అదిక లబ్ధి పొందిందని, ఈ ఎన్నికల్లో సైతం ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకునే ప్రయత్నాలు బీఆర్ఎస్ నాయకులు చేస్తున్నారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన అరు గ్యారంటీ కార్డుల పథకంపైన మొదటి సంతకం ఉంటుందని ఆదివారం డిచ్ పల్లి మండలం లోని ధర్మారం బి, బర్దిపూర్,అరేపల్లి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ దళిత బంధు పథకం బీఆర్ఎస్ బంధుగా మారిందని, అర్హులైన వారికి ఇవ్వకుండా పేదలకు, నిరుపేద దళితులకు, నీరుద్యోగులకు, రైతులకు, యువకులకు మోసం చేశారని ఆరోపించారు. 2001నుండి డాక్టర్ భూపతి రెడ్డి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు పై గ్రామ గ్రామన తిరుగుతూ రాష్ట్ర ఆవశ్యకత పై ప్రజలకు, విద్యార్థులకు, యువకులకు చైతన్యం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేశారని గుర్తు చేశా రు. ఈసారి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని, ప్రజల బతుకులు మారనున్నయని అందరించి చేతి గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. 2018 ఎన్నికల సమయంలో కూడా ప్రజలకు కుల సంఘాలను బుట్టలో వేసుకోవడానికి బాజిరెడ్డి గోవర్ధన్ ప్రతి గ్రామానికి ప్రోసెడింగ్ కాపీలు అందజేశారని, ఇచ్చిన ఆ కాపీలకు పనులు ఎక్కడ జరగలేదన్నారు. మరోసారి కుల సంఘాల పేరున ప్రొసీడింగ్ పత్రాల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు.

ఎవరిని మోసం చేయడానికి ఈ పత్రాలు అందజేస్తున్నారని అయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయాన పలువురు ఎమ్మెల్యేలకు దళిత బందులో 30శాతం కమిషన్ తీసుకుంటున్నారని పేర్కొన్నాట్టుగానే జరుగుతుందన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్ప రాష్ట్రంగా చేసిన ఘనత బిఆర్ఎస్కే దక్కుతుందని వివరించారు.

అదికారంలోకి రాక ముందు ఎన్నో హామీలు ఇచ్చిన పదేళ్లుగా అమలు కాలేదన్నారు. దళితులకు మూడెకరాల భూమి, నిరుపేదలకు డబుల్ బెడ్రూమ్ ఇవ్వలేదని, రైతులకు సైతం 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయకుండా ఎనిమిది గంటలే సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో, కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ముందస్తుగా ప్రకటించిన విధంగానే ఆరు గ్యారంటీలను ఆరు నూరైనా అమలు చేసి తీరుతామన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన మేనిఫెస్టో లోని ప్రతి పథకాన్ని అమలు చేసి చూపడమే కాకుండా అన్ని వర్గాల ప్రజలను అందుకుంటామన్నారు. రేషన్ దుకాణాల ద్వారా 9 రకాల వస్తువులను అందజేస్తామని, లక్ష రూపాయల రైతు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ అమలు కాలేదని, సగం మందికి రుణమాఫీ వచ్చిందని దీనిపై నోరు మెదపడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి చూపెడతామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ స్కీములపైనే మొట్టమొదటి సంతకం చేయడం జరుగుతుందని తెలిపారు.

24 గంటలు వ్యవసాయానికి ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్, వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులకు 4వేల పెన్షన్ అందజేస్తామని అన్నారు. మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యం, వరి, ఇతర పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. కాంగ్రెస్ డిక్లరేషన్ లో ప్రకటించిన వాటన్నింటినీ అమలు చేసి తీరుతామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో తెలంగాణ రైతులు, ప్రజలు దగా పడ్డారని, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తర్వాత వ్యవసాయానికి పూర్వ వైభవం తెస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 5 లక్షలు పూర్తి సబ్సిడీతో సహాయం, రెండు లక్షల ఉద్యోగాలు అందజేస్తామని, ఆరోగ్య శ్రీ పథకంలో 5 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స, విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్మెంట్ అందజేస్తామన్నారు. అంతకు ముందు అయా గ్రామాల్లో బోనాలు,డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నాగేశ్ రెడ్డి, ప్రొఫెసర్ డాక్టర్ విద్యా సాగర్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్, డిచ్‌పల్లి మండల అధ్యక్షులు అమృత పూర్ గంగాధర్, నారాయణ రెడ్డి, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న భూపతిరెడ్డి

వారివి అన్ని ఉత్తుత్తి హామీలే..

- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చీకటి రోజులే
- కాంగ్రెస్, బిజెపి మాటలు విని మోసపోవద్దు
- బోనాలతో బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఘనస్వాగతం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రజలకు కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఇస్తున్న హామీలు అమలుకు నోచుకోదని, వారివి మోసపూరిత వాగ్దానాలు హామీలని, రూరల్ లోని ప్రతి గ్రామంలో అబివృద్ధి చేశానని, నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో వెన్నంటే ఉన్నానని, ప్రజలపై పూర్తి విశ్వాసం ఉందని, ఈసారి భారీ మెజార్టీ ఇస్తారనే నమ్మకం ఆశాభావం ఉందని బీఆర్ఎస్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. పదేళ్ల క్రితం రూరల్ నియోజకవర్గం ఎలా ఉండేదో నేడు ఎలా ఉందో ప్రజలు బేరీజు వేయాలని, ఆనాడు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కరెంట్ కష్టాలు ఎన్నో ఉండేవని, కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు పేరు చెప్పి గెలిచిన తర్వాత ఐదు గ్యారంటీ లను అమలు చేయడం లేదని, అలాంటి వారి మాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దని అన్నారు. ఆదివారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బాగంగా డిచ్ పల్లి మండలం లోని మెంట్రాజ్ పల్లి, నాకతండా, అమృత పూర్,బొడ్డర కాలోని ఇందల్ వాయి మండలంలోని ఎత్తు తాండ, దేవి తాండ, రూప్ల నాయక్ తండ, హనుమాన్ తాండ, చంద్రయాన్ పల్లి, గోల్యా తాండ, సమ్యనయక్ తాండ, త్రియాంబక్ పేట్, రంజిత్ తాండ, స్కూల్ తాండ, గండి తాండ, ఇందల్వాయి తాండలలో విస్తృతంగా ప్రచారాన్ని మాజీ ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రూరల్ ఇంచార్జీ వి. గంగాధర్ గౌడ్ తో కలిసి ఎన్నికల ప్రచారంలో బాజిరెడ్డి గోవర్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. పెన్షన్‌కు గతంలో కటాఫ్ తేది ఉండేదని, ఇకర కటాఫ్ తేదీ లేకుండానే పెన్షన్ అందజేయడం జరుగుతుందని వివరించారు.

తెల్ల రేషన్ కార్డు కలిగిన వారందరికీ కేసీఆర్ బీమా పథకాన్ని అమలు చేస్తామని, ఆచరణ సాధ్యమైన హామీలే ఇచ్చి అదికారంలోకి వచ్చిన వెంటనే హామీలను నేరవేర్చుతామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంట్ కోతలు ప్రారంభమవుతాయని, ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మి మోసపోవద్దని, కాంగ్రెస్‌కు ఓటేస్తే దళితబంధు, రైతుబంధు, రైతు బీమా పథకాలతో పాటు ఇంకా అనేక రకాల పథకాలు బంద్ అవుతుందని పేర్కొన్నారు. సీఎంగా కేసీఆర్ ి వచ్చిన వెంటనే గ్రామాలను అభివృద్ధి చేయడానికి ఒక్కో గ్రామానికి కోట్ల రూపాయలు మంజూరు చేశానని, కొన్ని మిగిలిన పనులు ఎన్నికలు ముగిసిన తర్వాత నిధులు మంజూరు చేసి పూర్తి చేసే బాధ్యత నాపై ఉంటుందని, ఇచ్చిన ప్రతి హామీ తప్పకుండా నేరవేర్చుతామని బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. ఓట్ల కోసం కాంగ్రెస్, బిజెపి పార్టీ నాయకులు వస్తే అభివృద్ధి విషయంలో వారిని నిలదీయాలని, వారి మాటలు నమ్మితే ప్రజలు మోసపోతారని, గ్రామాలను అభివద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీకే మద్దతు తెలపాలన్నారు. మాజీ పిసిసి అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసి దళిత బంధు ఇతర పథ కాలు రాకుండా చేశారని, లేకుంటే ఇప్పటికే రైతు రూణమఫీ పూర్తయి ఉండేదని అన్నారు. ఇంకా 4 వందల కోట్ల మేర చెల్లించాల్సి ఉందని అదికారంలోకి వచ్చిన వెంటనే మాఫీ అవుతుందని పేర్కొన్నారు. ఎంపీ గా గెలిపిస్తే ఐదు రోజుల్లోనే పసుపు బోర్డు తెస్తానని బాండ్ పేపర్ రాసిచ్చిన ఎంపీ అరవింద్ ఐదేళ్లు గడిచిన పసుపు బోర్డు తేలేదని వారికి ఈ ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతా రన్నారు. గత కాంగ్రెస్ పాలకులు రాష్ట్రాన్ని 45 ఏళ్ల పాటు పాలించారని, అప్పట్లో కరెంట్ 4-5 గంటలు మాత్రమే ఇచ్చేవారని, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో రైతాంగానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తూ రెండు పంటలకు నీరు ఇస్తున్న ఘనత సిఎం కేసీఆర్కే దక్కుతుందన్నారు. అనంతరం ఆయా గ్రామాలలో, తండాల్లోని ఆలయలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహిళలు మంగళ హారతులు, బోనాలతో బాజిరెడ్డి గోవర్ధన్ కు ఘనస్వాగతం పలికారు. అంతకుముందు అమృత పూర్ గ్రామానికి చెందిన పలువురు బిజెపి నాయకులు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఐడిసిఎంఎస్ చైర్మన్ సాంబార్ మోహన్, ఎంపీపీ భాదవత్ రమేష్ నాయక్,మండల అధ్యక్షులు చింత శ్రీనివాస్ రెడ్డి,చిలువేరి దాస్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు లోలం సత్యనారాయణ, ఎంపిటిసి లో ఫోరం మండల అధ్యక్షులు డి సాయిలు, సినియర్ నాయకులు శక్కరి కొండ కృష్ణ, మోహమ్మద్ యూసఫ్, అమీర్ ఖాన్, జాకిర్,వైస్ ఎంపీపీ భూసని అంజయ్య, సర్పంచులు మోహన్ నాయక్, తరసింగ్, చింతల దాస్,పులి శ్రీనివాస్, పులి వసంత, పాశం కుమార్, అరటి రఘు, గడ్కోల్ శ్రీనివాస్, సిహెచ్ దాస్, అంబర్ సింగ్, సోసైటి చైర్మన్ చింతల పల్లి గోవర్ధన్ రెడ్డి, రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.


ప్రచారంలో మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్

బిగాల గణేష్ గుప్తను గెలిపించండి

- మహేష్ బిగాల సతీమణి షాలిని, సోదరి వాణి

నవతెలంగాణ-కంఠేశ్వర్

బీఆర్.ఎస్ పార్టీ ఎన్ఆర్ఐ గ్లోబల్ కో ఆర్డినేటర్ మహేష్ బిగాల సతీమణి షాలిని, సోదరిమణి వాణి వినాయక్ నగర్‌లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాలకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల గెలుపు కోసం వారి సతీమణి లత బిగాల వినాయక్ నగర్ సుభాష్, నగర్‌లో నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ తోపాటు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకి ఓటు వేసి గణేష్ బిగాల ని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

నిజామాబాద్ నగరంలో బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జిలు, నాయకులు బిగాల గణేష్‌గుప్తను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే గణేష్ బిగాల నాయకత్వంలో నిజామాబాద్ నగరంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించి కారు గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.


ప్రచారం చేస్తున్న బిగాల సతీమణి, సోదరి

ఆర్మూర్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

- పొద్దుటూరి వినయ్ రెడ్డి


నవతెలంగాణ-ఆర్మూర్

నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ అభ్యర్థి పొద్దుటూరి వినయ్ రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని జండా గల్లి, టీచర్స్ కాలనీ, 31, 36 వార్డులలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో జెండా గల్లి టీచర్స్ కాలనీ యువకులు మహిళలు వృద్ధులు భారీ ఎత్తున పాల్గొన్నారు. 31,36 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు తెలిపి వినయ్ కుమార్ రెడ్డిని గెలిపించుకుంటామని వారు తెలిపారు. ఈ సందర్భంగా వినయ్‌రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన ఎక్కడికి వెళ్ళినా ప్రజల మద్దతు పూర్తిగా ఉందని ధీమా వ్యక్తం చేశారు. ఆర్మూర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశలో ఉందని, ప్రతిపక్ష పార్టీలకు ఓడిపోతామనే భయం పట్టుకుందని ఆయన అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు మిత్ర పక్షాలని, వారి నమ్మకూడదని ఒక్క ఓటు కూడా వాళ్లకు వెయ్యొద్దని ఆయన అన్నారు. ఆ రెండు పార్టీలు మిత్రపక్షంలో ఉండి రాష్ట్రంలో పేదల భూములను దోచుకుంటున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ రాగానే ఆరు గ్యారంటీలైనా మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు ప్రతి నెల 2500 రూపాయలు, 500 కి గ్యాస్ సిలిండర్, ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామని అన్నారు. గృహలక్ష్మి పథకం కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, 5 లక్షల రూపాయలు, స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం ఇస్తామని తెలిపారు. రైతు భరోసా పథకం కింద ప్రతి ఏటా 15వేలు రైతులకు, కౌలు రైతులకు ఇస్తామని, అలాగే వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12వేల అలాగే వరి పంటకు 500 బోనస్ ఇస్తామని అన్నారు. చేయూత పథకం కింద 57 సంవత్సరాలు నిండిన, అర్హత ఉన్న వృద్ధులకు నెలవారి పింఛన్ 4వేలు ఇస్తామని, రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా కింద పది లక్షల రూపాయలు ఇస్తామని, ఆరోగ్యశ్రీ కార్డు ఉంటే ఎక్కడైనా ఏ హాస్పి టల్ అయినా వెళ్లొచ్చని అన్నారు. యువవికాసం పథకం కింద విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఇస్తామని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోను కూడా కచ్చితంగా అమలు చేస్తుందని హామీ ఇచ్చారు. గ్రూప్-1 ఉద్యోగం కోసం తేదీలతో సహా నోటిఫికేషన్లు ఇచ్చామని ఆయన అన్నారు. ప్రచారంలో భారీ ఎత్తున మహిళలు, యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వినయ్‌రెడ్డి

ఆర్మూర్, బాల్కొండలో విలక్షణ తీర్పు

- ఇక్కడినుంచి గెలిచి ముఖ్యమైన పదవులతో రాష్ట్రంలో ప్రత్యేక స్థానం
- స్థానికేతరులైనా అభివృద్ధి చేసిన వారికే పట్టం
- రాష్ట్రంలో ఒక పార్టీ అధికారంలో బాల్కొండ నుంచి మరోపార్టీ ఎమ్మెల్యేలు
- ఇప్పటివరకు 8మంది ఎమ్మెల్యేల ప్రాతినిధ్యం
- ఇందులో ఒక్కరే మహిళా ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఆర్మూర్

ప్రతిసారి ఎన్నికలలో ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాలలో అసెంబ్లీ ఎన్నికలలో ఓటర్లు విలక్షణమైన తీర్పునిస్తున్నారు. ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం వహించిన నాయకులలో కొందరు తమ పదవి కాలంలో ముఖ్యమైన పదవులను అలంకరించడంతో జిల్లాలోని ఈ రెండు నియోజకవర్గాలకు రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక స్థానం దక్కింది. 1957లో ఆర్మూర్ నుండి మొదటిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించిన టంగుటూరి అంజయ్య రాష్ట్ర తొమ్మిదవ ముఖ్యమంత్రిగా 1958 అక్టోబర్ 14న ప్రమాణ స్వీకారం చేసి 1982 వరకు ముఖ్యమంత్రిగా కొనసాగారు.

తెలంగాణ ఆవిర్భావానికి ముందు అధికారంలో ఉన్న సమయంలో 72 మంది మంత్రివర్గ సభ్యులతో కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం చరిత్రలో నిలిచిపోయింది. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మతకల్లోహాలు చెలరేగడంతో ఇందిరాగాంధీ చెన్నారెడ్డిని తప్పించి అంజయ్యను ముఖ్యమంత్రిగా నియమించారు. ముఖ్యమంత్రిగా కాక ముందు సైతం రాజ్యసభ నుంచి ఎంపీగా ఎన్నికై కేంద్రంలో కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు టంగుటూరి అంజయ్య.

ప్రజలకు సేవలు అందించే వారికే పట్టం

మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ స్వగ్రామానికి చెందిన గడ్డం మధుసూదన్ రెడ్డి బాల్కొండ నియోజకవర్గానికి 1983లో నిర్వహించిన ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించారు. 1978లో జనతా పార్టీ తరపున 1981 లో స్వతంత్ర అభ్యర్థిగా, రెండోసారి బాల్కొండ నుంచి పోటీ చేసి ఓటమి పాలు కాగా.. బాల్కొండ ప్రజల సానుభూతితో మూడోసారి భారీ మెజారిటీతో గెలుపొందారు.. నియోజక వర్గం ఆవిర్భవించిన నుంచి స్వతంత్రులు ఎవరు శాసనసభకు ఎంపిక కాలేదు. మధుసూదన్ రెడ్డి ఒక్కరే స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించటం విశేషం. అయితే ఈ ఎన్నికల్లో పోటీ చేసిన సుశీలాబాయి మధుసూదన్ రెడ్డిలు ఇద్దరూ నియోజకవర్గానికి చెందిన నేతలు కాకపోయినా ప్రజలు స్థానికతను ప్రాధాన్యతగా తీసుకోలేదు. తమకు సేవలు అందించే వారా.. కాదా అని కోణంలోనే బాల్కొండ ప్రజలు ఎమ్మెల్యేలుగా నియోజకవర్గయేతర అభ్యర్థులను గెలిపించారు.

నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా సంతోష్ రెడ్డి...


జిల్లాలోని సిరికొండ మండలంలోని ముచ్కూర్ స్వగ్రామానికి చెందిన శనిగరం సంతోష్ రెడ్డి కళాశాల విద్యనభ్యసించే రోజుల్లోనే విద్యార్థి నాయకునిగా తనదైన ప్రత్యేక గుర్తింపును సాధించుకున్నారు. నాలుగు సార్లు ఆర్మూర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. రాష్ట్ర క్యాబినెట్‌లోనే ఉన్నత పదవులను అలంకరించారు.. 1983లో సినీ నటులు ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించిన తర్వాత జరిగిన ఎన్నికలలో రాష్ట్రమంతా తెలుగుదేశం అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలుపొందారు. ఆ సమయంలో సంతోష్ రెడ్డి ఆర్మూర్ నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొంది చరిత్ర సృష్టించారు.

భిన్నమైన తీర్పునిస్తున్న బాల్కొండ ఓటర్లు...

బాల్కొండ నియోజకవర్గానికి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు పలుమార్లు విలక్షణమైన తీర్పునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీకి వ్యతిరేకంగానే ఓటు వేసిన సందర్భాలు ఎక్కువగా ఉన్నాయి. రాష్ట్రంలో ఒక పార్టీ అధికారంలో ఉంటే బాల్కొండకు ప్రాతినిధ్యం వహించే ఎమ్మెల్యే మరో పార్టీకి చెందినవారు ఉండడం ప్రత్యేకత. 1952 లో ఆవిర్భవించిన బాల్కొండ నియోజకవర్గానికి ఇప్పటివరకు 15 సార్లు ఎన్నికలు జరగగా అందులో ఒక ఉపఎన్నిక ఉంది.. నియోజకవర్గానికి మొత్తం ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహించారు. ఇందులో గడ్డం సుశీల బాయి ఒక్కరే మహిళా ఎమ్మెల్యేగా కొనసాగారు. అర్గుల్ రాజారాం నాలుగు మార్లు ఎమ్మెల్యేగా ఎంపిక కాగా, ఆయన రికార్డును కె.ఆర్ సురేష్ రెడ్డి ఒక్కరే అందుకున్నారు.. సోషలిస్టు పార్టీకి ఒకసారి, స్వతంత్ర అభ్యర్థికి ఒకసారి, టిడిపికి ఒకసారి, ప్రజారాజ్యం పార్టీకి ఒకసారి, బిఆర్ ఎస్ పార్టీకి ఒకసారి పట్టం కట్టిన నియోజకవర్గ ప్రజలు పలుమార్లు కాంగ్రెస్ పార్టీకి పెద్ద పీట వేశారు. గతంలో జరిగిన ఎన్నికలు, ఫలితాలను పరిశీలిస్తే శాసనసభ ఎన్నికలలో ఒక విధమైన తీర్పును ఇచ్చిన నియోజకవర్గం ప్రజలు పార్లమెంట్ ఎన్నికలలో మరో విధమైన తీర్పును ఇచ్చారు. అలాగే స్థానిక సంస్థలకు నిర్వహించిన ఎన్నికల్లో మరింత భిన్నమైన తీర్పును ఇచ్చిన నియోజకవర్గ ప్రజలు తమ ప్రత్యేకతను చాటుకున్నారు.. 1962, 67, 72,78లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి అర్గుల్ రాజారాం వరుసగా ఈ నియోజకవర్గం నుంచి అసెంబ్లీలో అడుగు పెట్టారు. మ్మెల్యేగా కాకుండా జౌలీ, చేనేత, చక్కెర, పరిశ్రమల శాఖ మంత్రిగా విద్యుత్, పశుసంవర్ధక శాఖల మంత్రిగా బాధ్యతలను నిర్వర్తించారు. 1981లో అర్గుల్ రాజారాం మరణించిన తర్వాత ఉప ఎన్నికల్లో ఆయన సతీమణి సుశీల బాయి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందారు. 1989, 1994, 99, 2004 లలో జరిగిన ఎన్నికలలో కె. ఆర్ సురేష్ రెడ్డి వరుసగా ఎమ్మెల్యేగా విజయం సాధించి అర్గుల్ రాజారాం రికార్డును చేరుకున్నారు. 2004 లో సురేష్ రెడ్డి శాసనసభ స్పీకర్‌గా ఎంపికయ్యారు. 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో సినీ నటులు చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీ తరపున జిల్లాలో ఏకైక ఎమ్మెల్యేగా ఈరవత్రి అనిల్ విజయం సాధించారు. 2014లో బి ఆర్ఎస్ తరపున ఎమ్మెల్యేగా ప్రశాంత్ రెడ్డి గెలుపొందారు. 1994, 1999లో రాష్ట్రంలో టిడిపి అధికారంలో ఉండగా బాల్కొండలో మాత్రం కాంగ్రెస్‌కు విజయం దక్కింది. 1994 లో తెలంగాణలో కాంగ్రెస్ నుంచి గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేలలో సురేష్ రెడ్డి ఒకరు కావడం విశేషం. 2004లో కాంగ్రెస్ అధికారంలో వస్తే ప్రతిపక్ష పార్టీకి చెందిన అనిల్ అసెంబ్లీలో కాలు మోపారు. ఆ తర్వాత జరిగిన పరిణామాల్లో ఈరవత్రి అనిల్ కాంగ్రెస్‌లో చేరారు. ఇలా ఎన్నో విధాలుగా విభిన్నమైన తీర్పును ఇస్తూ బాల్కొండ నియోజకవర్గ ప్రజలు తమ విలక్షణతను చాటుకున్నారు. ఈసారి ఏ అభ్యర్థికి పట్టం కడతారో వేచి చూడాల్సిందే.

చిరుత పులులు సంచారిస్తున్నాయి జాగ్రత్త

- వాహనదారులు గమనించాలి
- అడవిలోకి వెళ్లొద్దు
- రేంజ్ అధికారి రవి మోహన్ భట్



నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా చిరుత పురుల సంచారం ఎక్కు వైందని రహదారు లపై రాకపోకలు సాగించే వాహనదా రులు వెనుక ముందు చూసు కుంటూ వెళ్లాలని ఇందల్ వాయి ఫారెస్ట్ రేంజ్ అధికారి రవి మోహన్ భట్ అన్నారు. రేంజ్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 13న ధర్పల్లి మండలంలోని డిపి తాండలో చిరుత పులి రెండు చిన్న చిరుత పిల్లలతో తాండ సమీపన తిష్ఠ వేసిందనే సమాచారం అందిన వెంటనే సిబ్బందితో కలిసి వెళ్ళి పరిశీలించామన్నారు. పిల్లలను వదిలి వెళ్లిన చిరుత పులి మరుసటిరోజు ఉదయంవచ్చి తన పిల్లలను తీసుకొని అడవిలోకి వెళ్ళిపోయిందన్నారు. ఇందల్వాయి ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతంలో 20 నుంచి 30 వరకు చిరుతపులు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఇందల్ వాయి నుండి ధర్పల్లి, రామడుగు, యానంపల్లి, డిచ్‌పల్లి, సిర్నపల్లి, నల్లవెల్లి చంద్రయాన్ పల్లి నుండి దగ్గితో పాటు ఆయా గ్రామాలు, తండాలలో ఉన్నవారు, రహదారుల వెంట వచ్చిపోయే వాహనదారులు, ప్రజలు వెనుకముందు చూసుకుంటూ రాకపోకలు సాగించాలని ప్రజలకు, వాహనదారులకు సూచించారు. అడవిలో ఎలాంటి అనుమతులు లేకుండా వెళ్లవద్దని తెలిపారు.

బీఆర్ఎస్ నాయకులపై దాడి

- పోలీసులకు ఫిర్యాదు
- వివరాలు సేకరించిన పోలీసులు



నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్‌పల్లి మండలంలోని అమృతాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ రూరల్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి గ్రామంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులపై అమృతాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ యువకులు దాడి చేశారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు చింత శ్రీనివాస్ రెడ్డి ఆదివారం రాత్రి డిచ్ పల్లి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. రిటర్నింగ్ అధికారుల ఆదేశాల మేరకు మెంట్రాజ్పాల్లి, నాకతాండ, ఒడ్డెర కాలనీ లో ప్రచారం పూర్తి చేసుకుని అమృతాపూర్ గ్రామంలోకి చేరుకొగానే గ్రామ పంచాయతీకి సమీపంలో బీజేపీ కార్యకర్తలు 12 మంది ఒక్కసారిగా తమపైకి దాడికి యత్నించారని శ్రీనివాస్ రెడ్డి పిర్యాదులో పేర్కొన్నారు. అమృతాపూర్‌కి చెందిన బీజేపీ నాయకుడు తాళ్ల సురేశ్ గౌడ్, విజయ్, రమణ, బాలయ్య, మరో ఆరుగురు చింత శ్రీనివాస్ రెడ్డి పై దాడి కి యత్నించగా శ్రీనివాస్ రెడ్డి వేలికి గాయం అయిందని పిర్యాదులో పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న సీఐ క్రిష్ణ, ఎస్సై మహేశ్ అమృతాపూర్ చేరుకొని వివరాలు సేకరించారు. ఈ మేరకు పోలీసులకు బీఆర్ఎస్ నాయకులు పిర్యాదు చేశారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల నియామళి ప్రకారం ఏ అభ్యర్థి అయిన ఎక్కడైన ప్రచారం చేసుకొవచ్చని అమృతాపూర్‌కి వెళ్తే బీజేపీ నాయకులు తమపై దాడికి యత్నించడం బాధాకరమన్నారు. కానీ కొందరు కావాలని ఈ చర్యకు పాల్పడ్డారని ఆయన అన్నారు.

బీఆర్ఎస్ మూడుముక్కలవ్వడం ఖాయం

- తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు
- ఉమ్మడి నిజామాబాద్ అభివృద్ధిలో నా పాత్ర ఉంది
- నేను గెలిస్తే అర్బన్ ను అన్ని రంగాల్లో అభివద్ధి చేస్తా
- మీట్‌ది ప్రెస్‌లో కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ అర్బన్ అభ్యర్థి షబ్బీర్ అలీ



మాట్లాడుతున్న షబ్బీర్ అలీ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

బీఆర్ఎస్ మూడుముక్కలవ్వడం ఖాయం అని కాంగ్రెస్ అర్బన్ అభ్యర్థి షబ్బీర్ అలీ అన్నారు. ఆదివారం నిజామాబాద్ ప్రెస్‌క్లబ్ లో షబ్బీర్ అలీ మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మాట్లాడారు. న్నికల తర్వాత బీఆర్ఎస్‌లో ఏక్ నాథ్ షిండే లు తయారవుతారని, అల్లుడు హరీష్ మరికొందరు అధికారం కోసం గొడవపడి బీఅర్ఎస్ పార్టీ మూడు ముక్కలు కావడం ఖాయమని అన్నారు. బీఆర్ఎస్ మునిగే నావ అని, అది వచ్చే ఎన్నికల్లో గెలుస్తామని గ్లోబల్ ప్రచారం చేసుకుంటుందని, ఇక బీజేపీకి అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క సీటు రాదని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు మార్పు కోరుతున్నారన్నారని, కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ పరిస్థితి దయనీయంగా ఉందని, ఆ పార్టీలో నాయకులు ఒక్కొక్కరుగా కాంగ్రెస్‌లో చేరుతున్న విషయాన్ని మరువరాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, కాంగ్రెస్ నుంచి గతంలో ఎమ్మెల్యేలుగా గెలిచి వెళ్లిన విషయం వాస్తవమేనని కానీ ప్రస్తుతం కాంగ్రెస్‌లో ఉన్నవాళ్లంతా 24 క్యారెట్ గోల్డ్ లాంటి వాళ్లన్నారు. కాంగ్రెస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా, రెండుసార్లు మంత్రిగా, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాతో తనకు సంబంధాలు ఉన్నాయన్నారు. పేరు పెట్టి పిలిచేంత సత్సంబంధాలు కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు చాలా మందితో తనకు అనుబంధాలు ఉన్నాయన్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రజాప్రతినిధిగా తాను వెళ్లని ప్రాంతానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా గ్రామగ్రామాన తిరిగిన అనుబంధం ఉందన్నారు. తాను ఐఅండ్ పీఆర్ మినిస్టర్‌గా ఉన్నప్పుడే జర్నలిస్టు కాలనీలు ఏర్పాటు చేశానని, ప్రస్తుతం జర్నలిస్టులకు ఇచ్చిన హెల్త్ కార్డులు తన హయాంలో ప్రారంభమైందన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడే నిజామాబాద్ అర్బన్‌కు చెందిన డీఎస్ మంత్రిగా ఉన్నప్పుడే నిజామాబాద్ నగరంతో పాటు కామారెడ్డిలో ఇంటింటికి నీటి సరఫరా కార్యక్రమానికి శ్రీకారం చుట్టమన్నారు. అందరి ఏకాభిప్రాయం మేరకే తెలంగాణ యూనివర్సిటీని జాతీయ రహదారిపై, వైద్య కళాశాలను నిజామాబాద్ పట్టణంలో ఏర్పాటు చేశామని అన్నారు. నిజామాబాద్ నగరంలో అభివృద్ధి జరిగిందా.. లేదా.. అనేది ప్రజలే నిర్ణయిస్తారన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా తనకు స్వాగతం పలికారని, కాంగ్రెస్ లీడర్లు తన గెలుపు కోసం పని చేస్తున్నారని చెప్పుకొచ్చారు. నిజమాబాద్ అర్బన్‌లో కాంగ్రెస్ దే విజయమని, తాను గెలిస్తే మాస్టర్ ప్లాన్ అమలు చేసి రింగు రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. విద్య, వైద్యం నగర ప్రజల చెంతకు అందించేలా పని చేస్తానన్నారు. ప్రస్తుతం అర్బన్‌లో ఉన్న రెండు పార్టీల అభ్యర్థులు నాకు పోటీ కాదని షబ్బీర్ ఆలీ చెప్పారు. మీట్‌దిప్రెస్‌లో నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతడుపుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి బైర శేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మండే మోహన్, కోశాధికారి కోరన సందీప్, కార్యవర్గ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

గ్రామ దేవతలకు జలాభిషేకం

నవతెలంగాణ-ముప్కాల్

ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నాగంపేట్ గ్రామస్తులు గ్రామ దేవతలకు గంగానీళ్లతో జలాభిషేకం చేశారు. గోదావరి నది ఒడ్డు నుంచి తెచ్చిన గోదారి నీళ్లతో గ్రామస్తులు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం గ్రామస్తులు సహపంక్తి భోజనాల్లో పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం గంగానీళ్లతో గ్రామ దేవతలకు జలాభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని సహకార సంఘం పెద్దలు తెలిపారు. కార్యక్రమంలో ఆయా కుల సంఘాల పెద్దలు, గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ఆటో యూనియన్ మద్దతు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

తమ మద్దతు కాంగ్రెస్ పార్టీకేనని మండలకేంద్రంలోని ఆటో యూనియన్ నాయకులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం సమావేశం ఏర్పాటుచేశారు. యూనియన్ మొత్తం చేతి గుర్తుకే మా మద్దతు ఉంటుంది అని తెలిపారు. చేతి గుర్తుకే ఓటేయాలని ప్రచారం చేసినట్టు మాజీ సర్పంచ్ నర్సారెడ్డి తెలిపారు. ఆటో యూనియన్ యూనియన్ పెద్దమనుషులకు పార్టీ తరపున జక్రన్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సహస్రార్జున జయంతి వేడుకలు

నవతెలంగాణ-ఆర్మూర్



పట్టణంలో క్షత్రియ ఎస్-ఎస్‌కె పట్కరి కుల ఆధ్వర్యంలో సాహస్రర్జున జయంతి వేడుకలు లక్ష్మీనారాయణ మందిరంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినిత పవన్, కౌన్సిలర్ రేవతి గంగా మోహన్, అధ్యక్షులు మదన్ మోహన్, సెక్రటరీ గంగా మోహన్, మహిళ సభ్యులు అనసూయ, రాజ సులోచన, స్వాతి, సుధ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచార హోరు.. పెళ్లిళ్ల జోరు

- **వీడియో, ఫొటోగ్రాఫర్, బ్యాండ్‌మేళాలకు గిరాకీ**

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఎన్నికల ప్రచార హెూరు జోరుగా సాగుతుంది..., మరోవైపు పెళ్లిల హెూరు... అంతే జోరు సాగుతోంది. ఎన్నికలు సమీపించడంతో రాజకీయ నాయకులు ప్రచారాలకు బ్యాండ్ మేళాలు, పోటో వీడియో గ్రాఫర్‌లు, ఫంక్షన్ హాల్ ముందస్తు బుకింగ్ చేసుకోని, రాజకీయ నాయకులు ప్రచారం కొనసాగిస్తున్నారు. నిజామాబాద్ నగరంలో మూడు ప్రధాన పార్టీలు అభ్యర్థులు ప్రచారం కొనసాగింపు లో భాగంగా ప్రతి అభ్యర్థి రోజు మూడు, నాలుగు డివిజన్లలో ప్రచారాలను చేస్తున్నారు. అందులో భాగంగానే ప్రచార సమయంలో ముందు భాగంలో బ్యాండ్ చప్పుళ్లతో పార్టీ నాయకులు, కార్యకర్తలు గల్లి గల్లికి పాంప్లెట్ లను పంచుతూ ప్రచారం కొనసాగిస్తున్నారు. ఎన్నికల సమయంతో ప్రభుత్వ అధికారులు నిఘా నేత్రాలుగా ఫోటో, వీడియో గ్రాఫర్‌ల సమక్షంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. నిజామాబాద్ నగరంలోని సుమారు 300 ఫోటో, వీడియో గ్రాఫర్ ఎన్నికల పూర్తి అయ్యేవరకు, ఫొటో వీడియో గ్రాఫర్‌లు ఎన్నికల పనులలో ఉండటంతో, పెళ్లిలకు ఫోటో వీడియో గ్రాఫర్‌ల కరువు ఏర్పడింది, దానికి తోడు రాజకీయ నాయకులు కుల సంఘాల సమావేశాలు, ఆత్మీయ సమ్మేళనాలు, ఇలా రకరకాల పేర్లతో ఏర్పాటుచేసి సమావేశాలకు ముందస్తుగా ఫంక్షన్ హాల్‌లను బుక్ చేసుకున్నారు. దాంతో నగరంలో ఫంక్షన్ హాల్ లు బుకింగ్ అయిపోయాయి. రెండు నెలలుగా పెళ్లి ల ముహూర్తం లేక, ఇప్పుడే పెళ్లి ల ముహూర్తలు రావడంతో, ఫంక్షన్ హాల్ లో ఫోటో వీడియో గ్రాఫర్ బ్యాండ్ మేళాలకు విపరీతమైన గిరాకీ పెరిగిపోయింది. ఆదివారం ముహూర్తం బాగుండడంతో, ముఖ్యంగా మంచి ముహూర్తంతో పాటు సండే కలిసి రావడంతో ఉద్యోగస్తులకు సెలవు ఉండడంతో ఫంక్షన్ హాల్ లో జన సందడిగా మారాయి. చాలా పెళ్లిళ్లు జరిగాయి, నిజామాబాద్ నగరంలోని ఫంక్షన్ హాల్ లో జనాలతో కిటకిటలాడుతు, అయినప్పటికీ ఎన్నికల ప్రచార కార్యకర్తలతో, పెళ్లిలకు వెళ్లే ప్రజలతో రోడ్లు కిటకిటలాడాయి

బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం

నవతెలంగాణ-బాల్కొండ

బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి మూడోసారి ఎమ్మెల్యేగా గెలవాలని మండల పరిధిలోని కిసాన్ నగర్ గ్రామంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీ కళ్యాణ రామ క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అభ్యర్థి, మంత్రి ప్రశాంత్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ గ్రామంలో బిఆర్ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని 3,4,5 నెంబర్ బూత్‌లలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ చేపట్టిన పనుల గురించి, చేపట్టబోయే పనుల గురించి విస్తృతంగా వివరించారు. మాజీ ఎంపీపీ నాగభూషణం, ఎంపీటీసీ సభ్యుడు రామరాజు గౌడ్, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు శరత్, సీనియర్ నాయకులు దాసరి వెంకటేష్, షేక్ రహీముద్దీన్, కే అశోక్, ప్రసాద్ రావు, వీర్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కార్తీక లక్ష దీపోత్సవానికి కవిత రాక

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో కార్తీక దీపోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ, భారత్ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సోమవారం వసున్నట్లు భారత్ జాగృతి నిజామాబాద్ శాఖ సభ్యులు ఆదివారం తెలిపారు. భారత్ జాగృతి నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నగరంలోని నీలకంఠేశ్వర స్వామి దేవాలయం లోని కోనేరులో లక్ష దీపోత్సవం ఏర్పాటు చేసినట్టు జాగృతి రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ భరద్వాజ్ తెలియజేసారు. కార్యక్రమంలో జాగృతి సభ్యులు, ఆలయ కమిటీ చైర్మన్ బిల్లా మహేష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

ఎస్సీ కాలనీలో బీటీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఆదివారం ప్రారంభమయ్యాయి. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో గ్రామంలో ఎస్సీ కాలనీ నుండి పెద్దమ్మ ఆలయం వరకు బిటి రోడ్డు పనులు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బీటీ రోడ్డు పనులను పరిశీలించిన ఎంపీటీసీ సభ్యుడు మైలారం సుధాకర్ మాట్లాడుతూ అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ ప్రశాంత్ రెడ్డి ఇలాకాలో ఎన్నికల సమయంలోనూ అభివృద్ధి పనులు ఆగడం లేదన్నారు. మంచి నాయకుడు ప్రజల కోసం, ప్రజా అవసరాల కోసం ఆలోచిస్తుంటాడని అటువంటి నాయకుడు మంత్రి ప్రశాంత్ రెడ్డి అని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా ఒక్కసారి ఆలోచించి గ్రామంలో జరిగిన అభివృద్ధిని చూసి, ప్రశాంత్ రెడ్డి ని గెలిపించుకోవడం ద్వారా గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించుకుందామన్నారు. అడిగిన వెంటనే నిధుల మంజూరు చేసి కాలనీవాసుల రహదారి సమస్యను పరిష్కరించిన మంత్రి ప్రశాంత్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



బీటీ రోడ్డు పనులు ప్రారంభం

80 కుటుంబాల మద్దతు బీఆర్ఎస్‌కే మద్దతు

- **ముదిరాజ్ సంఘం తీర్మానం**

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని కొలిప్యాక్ గ్రామ ముదిరాజ్ సంఘం 80 కుటుంబాల మద్దతు బీఆర్ఎస్‌కేనని ఏకగ్రీవ తీర్మానం చేశారు. తమ ఓటు బాజిరెడ్డి గోవన్నకు అని 80 కుటుంబాలు చేసిన తీర్మానాన్ని నిజామాబాద్ రూరల్ ముదిరాజ్ సంఘం పెద్దలకు అందించామని మండల రైతుబంధు అధ్యక్షుడు డికొండ శ్రీనివాస్, కొలి ప్యాక్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బాలయ్య, ముదిరాజ్, రైతు బంధు మండలాధ్యక్షుడు డికొండ శ్రీనివాస్, సంఘ సభ్యులు కోలి సురేష్, బొంగు శంకర్, సాయిలు, గంగాధర్, రవీందర్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌కు మద్దతుగా ముదిరాజ్ సంఘం సభ్యులు

యువకుడు అదృశ్యం

నవతెలంగాణ-బాల్కొండ

మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని బోదేపల్లి గ్రామానికి చెందిన యువకుడు తప్పిపోయాడని, మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఆదివారం ఏఎస్ఐ శంకర్ తెలిపారు. బోదేపల్లి గ్రామానికి చెందిన కోట శ్రీనివాస్ (26) శనివారం ఉదయం మెడికల్ చెకప్ కోసం నిజామాబాద్ జిల్లా కేంద్రానికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. శ్రీనివాస్ తండ్రి కోట ముత్తెన్న పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.



కోట శ్రీనివాస్

బీఆర్ఎస్‌తోనే సంక్షేమం

- **నియోజకవర్గ ఇన్చార్జి ఆశన్నగారి రాజేశ్వర్‌రెడ్డి**



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

నవతెలంగాణ ఆర్మూర్

బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పథకాల అమలు సాధ్యమని మరోసారి ఎమ్మెల్యేగా జీవన్ రెడ్డిని గెలిపించాలని నియోజకవర్గ ఇన్చార్జి ఆశన్న గారి రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని మామిడిపల్లి సరస్వతి నగర్‌లో పార్టీ నాయకులతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. గత 60 ఏళ్లలో పాలించిన పార్టీలు ఎటువంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మేడిదాల సంగీత రవి గౌడ్, ఆకుల రాము, బి ఆర్ ఎస్ నాయకులు మల్యాల నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

బీఆర్ఎస్ పార్టీ ప్రచారం



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం ఆదివారం నిర్వహించారు జక్రాన్‌పల్లి ఆటో యూనియన్‌తో మీటింగ్ పెట్టించి కారుగుర్తుకే ఓటేయాలని ప్రచారం చేసినట్టు మండల కో ఆప్షన్ మెంబర్ బులెట్ అక్బర్‌ఖాన్ తెలిపారు. ఆటో యూనియన్ కమిటీ మొత్తం కారుర్తుకే మా మద్దతు ఉంటుందని తెలిపారు. ఆటో యూనియన్ యూనియన్ పెద్దమనుషులకు బీఆర్ఎస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నట్ట భోజన్న, జక్రం పెళ్లి సర్పంచ్ చంద్రకళ బాలకిషన్, అర్గుల్ సింగిల్ విండో చైర్మన్ ఆర్మూర్ గంగారెడ్డి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఖబడ్దార్ కాంగ్రెస్ నాయకులారా..!

- ప్రశాంతంగా ఉన్న ఎల్లారెడ్డిని పాడు చెయ్యొద్దు
- బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ప్రశాంతంగా ఉన్న ఎల్లారెడ్డిని నాన్ లోకల్ కాంగ్రెస్ అభ్యర్థి మదన్ మోహన్ వచ్చి బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకులతో దాడులు చేయిస్తున్నాడని.. ఖబడ్దార్ కాంగ్రెస్ నాయకులారా అని బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే ఫామ్ హౌస్ దగ్గర బీఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎక్కడి నుండో వచ్చి మదన్ మోహన్ గొడవలు సృష్టిస్తున్నారని ప్రజాస్వామ్యం బద్దంగా ఎన్నికల ప్రచారాలు చేయాలి కానీ ఇలా దాడులు చేయటం సరికాదన్నారు. నిన్న గండివేట్‌లో కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గత ఐదు సంవత్సరాలలో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఏ పార్టీల మధ్యలో గొడవలు లేవని, నాన్ లోకల్ మదన్మోహన్ ఎన్నికల్లో ఓడిపోతున్నారని భయంతో గొడవలకు తెర లేపుతున్నాడని ఆరోపించారు. ఇలాంటి గొడవలు చేస్తే ఖబర్దార్ మదన్‌మోహన్ నీకు ప్రజలు సరైన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు అధిములం సతీష్, సొసైటీ చైర్మన్ ఎగుల నర్సింహులు, జడ్పీటీసీ ఉష గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బైండ్ల పోచన్న, నాగం సురేందర్, రవి గౌడ్, అబ్దుల్ అలీ పాషా, సాయిరాం, గంట సాయిలు, అరవింద్ గౌడ్, దత్తు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

సొంత గూటికి చేరిన సింగిల్ విండో డైరెక్టర్


కాంగ్రెస్ పార్టీలో చేరిన విండో డైరెక్టర్ వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ డాకూరి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట లక్ష్మీకాంత్ సమక్షంలో ఆదివారం సొంత గూటికి చేరారు. ఆరు నెలల క్రితం బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార సమక్షంలో బీజేపీ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. కాగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన హామీలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు పలువురు పేర్కొన్నారు. అనంతరం తోట లక్ష్మీకాతారావు ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆవ్యానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు జంబిగే హన్మాండ్లు, అడ్వకేట్ రామ్‌రెడ్డి, సీనియర్ నాయకులు మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంగళ్‌పహాడ్‌లో ఓటర్లు స్లిప్పులు పంపిణీ


ఓటర్లకు స్లిప్పుల పంపిణీ చేస్తున్న అధికారిని

నవతెలంగాణ-ఎడపల్లి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా మండలంలోని మంగళ్‌పహాడ్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బూత్ లెవెల్ స్థాయి అధికారిని పద్మావతి ఓటర్లకు ఇంటింటికీ తిరుగుతూ ఓటు హక్కు కలిగి ఉన్న అర్హులైనవారందరికీ ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశారు. ఎలాంటి భయం లేకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రజలను ఆగం చేస్తున్న పార్టీలకు ఓటు వేయొద్దు

- బీఎల్ఎఫ్ నాయకులు

నవతెలంగాణ-దోమకొండ

ప్రజలను ఆగం చేస్తున్న పార్టీలకు ఓటు వేయవద్దని బిఎల్ఎఫ్ మండల కన్వీనర్ జీలుకరా రాజశేఖర్ అన్నారు. ఆదివారం దోమకొండ మండల కేంద్రంలో బీఎల్ఎఫ్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆయా పార్టీలు అధికారంలో ఉన్నా.. ఎప్పుడు కార్మికుల, ప్రజల సంక్షేమం కోసం కృషి చేయలేదన్నారు. తమ అవసరం కోసం ప్రజల వద్దకు వచ్చే ఆయా పార్టీల నాయకులను కాకుండా ప్రజల అవసరాల కోసం ప్రజల వద్దకు వచ్చిన నాయకునికి ఓటు వేసి గెలిపించాలన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి రాజకీయాల్లో ఉన్న నాయకులు పేదప్రజలు, కార్మికుల, కర్షకుల కోసం ఏమి చేశారో ఒక్కసారి ప్రజలు ఆలోచించాలన్నారు. బీఎల్ఎఫ్ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిరిగాధ సిద్ధిరాములు ఏ రోజు కూడా తన గురించి ఆలోచించకుండా కార్మికుల కోసం శ్రమిస్తు ఆలోచించిన వ్యక్తి అని తెలిపారు. దానిని గమనించి ఆయనకు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి ఆయనని ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సిద్ధమ్మ, నగరపు లావణ్య, మదవి, లక్ష్మి, చంద్రవ్వ, మనవ్వ, రజిని, మణెవ్వ, లావణ్య తదితరులు ఉన్నారు.


ప్రచారం చేస్తున్న బీఎల్ఎఫ్ నాయకులు

బీఆర్ఎస్‌తోనే ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

బీఆర్ఎస్‌లోనే ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు చేకూరుతాయని మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ తెలిపారు. మండలంలోని మల్లయ్యపల్లి గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందుతున్నాయని అన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జలంధర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నాగం సురేందర్, శివ, బబ్లు, రవి, నారాయణ, సాయిలు తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

ఎల్ఈడీ ద్వారా ప్రచారం

- ప్రచార కార్యదర్శి ఎల్ఎన్ బాలరాజ్


ఎల్ఈడీ ద్వారా ప్రచారం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-మద్నూర్

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి హన్మంత్‌షిండే గెలుపు కోసం బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి ఎల్.ఎన్.బాలరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం డోంగ్లి మండలంలోని సిర్పూర్, ఆసన్‌టాక్లి, ఏనబోరా, తదితర గ్రామాల్లో ఎల్ఈడి ద్వారా ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగ నిర్వహించారు. ఎల్ఈడీ ప్రచార కార్యక్రమానికి ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఆసన్‌టాక్లి గ్రామంలో పార్టీ అధ్యక్షులు సంజు పటేల్, ఉపసర్పంచ్ నాగురావు, నాయకులు గండేవారు లక్ష్మణ్, సంతోషప్ప, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఎనబోరా గ్రామంలో పార్టీ అధ్యక్షులు అప్సర్ పటేల్, నాయకులు మన్ను పటేల్, బాబా పటేల్, ఉస్మాన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి

నవతెలంగాణ-నిజాంసాగర్

బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ అభివృద్ధి చేసిందని సీనియర్ నాయకులు దుర్గారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని నర్సింగ్‌రావుపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ వచ్చిన తర్వాత తెలంగాణను దేశమంతా ఈటువైపు చూసే విధంగా అభివృద్ధి చేశారని ఆయన అన్నారు. సంక్షేమ అభివృద్ధి పథకాలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆకర్షితులై గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వారిని దుర్గారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు విట్టల్, సొసైటీ చైర్మన్ నరసింహారెడ్డి, సర్పంచ్ సాయిలు, నాయకులు సుదర్శన్‌రెడ్డి, పండరి హనుమంత్‌రెడ్డి, విట్టల్ రెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రెండవ వార్డులో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-కామారెడ్డి

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం 2వ వార్డ్ రామేశ్వరపల్లిలో గడపగడపకు తిరుగుతూ కెసిఆర్ చేసిన అభివృద్ధిని సామాన్యులకు అందించిన పథకాలను రైతుబీమా, వితంతు పెన్షన్, వికలాంగులకు పెన్షన్, ఉచిత కరెంట్ కళ్యాణ లక్ష్మి, అన్ని దిశల అభివృద్ధిని తెలంగాణ సాధించిన ఘనతను చెబుతూ గంప గోవర్ధన్ నాయకత్వంలో కెసిఆర్‌కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు పున్న రాజేశ్వర్ రామేశపల్లి గ్రామస్తులను కోరారు. ఈ ప్రచారంలో కౌన్సిలర్ సుతారి రవి, ఉపసర్పంచ్ నర్సాగౌడ్, అంజు, ప్రభాకర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బాపునగర్‌లో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని బాపునగర్ గ్రామంలో ఆదివారం స్థానిక సర్పంచ్ మెగావత్ సునీత, రవి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బోధన్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ షకీల్ అమీర్‌ను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని సర్పంచ్ సునీత, రవి, ఉపసర్పంచ్ కిరణ్ ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఘనంగా ఇందిరా గాంధీ జయంతి



నవతెలంగాణ-పిట్లం

మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చౌరస్తాలో గల ఆమె విగ్రహానికి పూలమాలతో సత్కరించి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు, నాయకులు, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

నవతెలంగాణ-దోమకొండ

రేవంత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పలు కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ మేనిఫేస్టో పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీల పథకాలను అమలు చేస్తుందన్నారు. కామారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి రేవంత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరెడ్డి, గోపాల్‌రెడ్డి, మధు ఉన్నారు.


ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సర్కారు బడిలో సమస్యలు

- సరిపడా మరుగుదొడ్లు కరువు
- తాగునీటి సౌకర్యం లేదు
- విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన



తరగతి గదుల సమస్యలతో చెట్ల కింద చదువులు

నవతెలంగాణ-రామారెడ్డి

ప్రభుత్వ పాఠశాలలు సమస్యలకు నిలయంగా మారుతున్నాయి. కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా చాలా పాఠశాలల్లో సరైన మరుగుదొడ్లు లేవు. ప్రధానంగా తాగునీటి సౌకర్యం లేదు. తద్వారా విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు, ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు తల్లిదండ్రులు పంపించాలంటే ఆందోళన చెందే పరిస్థితులు నెలకొంటున్నాయి. క్రమంగా విద్యార్థుల సంఖ్య తగ్గి, హాజరు శాతం లేక కొన్ని ప్రభుత్వ పాఠశాలలు మూసివేతకు గురవుతుండగా.. మరికొన్ని పాఠశాలలు నామమాత్రంగా కొనసాగుతున్నాయి.

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 697 ప్రాథమిక పాఠశాలలు, 126 ప్రాథమికోన్నత పాఠశాలలు, 108 జిల్లా పరిషత్ పాఠశాలలతో కలిపి మొత్తం 1011 పాఠశాలలున్నాయి. వీటి పరిధిలో 48,727 బాలురలు, 44,490 బాలికలు విద్యను అభ్యసిస్తున్నారు. ఆయా పాఠశాలలో ప్రభుత్వం నియమించిన స్కావెంజర్లతో పాఠశాలలో మొక్కలకు నీరందించడం, పాఠశాలను శుభ్రం చేయించేవారు. కరోనా తర్వాత వారిని తొలగించడంతో తరగతి గదులు, టాయిలెట్స్ రూములు శుభ్రం చేసుకోవడానికి, బడి గంట కొట్టడానికి విద్యార్థులే దిక్కయ్యారు. కొన్ని పాఠశాలలో టాయిలెట్స్ లేక విద్యార్థులు ఇబ్బందులతో బహిరంగ ప్రదేశానికి వెళ్లవలసి వస్తుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 4938 మంది ఉపాధ్యాయులు విద్యా బోధన చేపట్టవలసి ఉండగా, 4082 మంది ఉపాధ్యాయులు మాత్రమే విద్యా బోధన చేపడుతున్నారు. 856 ఉపాధ్యాయ ఖాళీలు ఉండటంతో, కొన్ని పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య అందటం లేదు. ప్రభుత్వం అటెండర్‌లను, స్కావెంజర్లను నియమించకపోవడంతో పాఠశాలకు వచ్చే నిధుల నుంచి, గ్రామపంచాయతీ నిధుల నుంచి కొన్ని పాఠశాలలో ప్రైవేటు వ్యక్తులను అటెండర్లుగా నియమించుకొని పనులు చేయిస్తున్నారు.

ఉదయం అల్పాహారం అందిస్తామని చెప్పి, ఇప్పటివరకు పలు పాఠశాలలో అల్పాహారాన్ని ప్రారంభించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పాఠశాలల్లో కోతుల బెడద అధికంగా ఉండటంతో విద్యార్థుల భోజన సమయంలో ఉపాధ్యాయులు, కట్టెలతో కాపలా కాస్తున్నారు. మన ఊరు మనబడిలో చేపట్టిన పనులను వెంటనే పూర్తి చేసి పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనివ్వాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. బడుగుల బడి సర్కారు బడిలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

విద్యారంగంపై ప్రభుత్వం నిర్లక్ష్యం



తెలంగాణ ప్రభుత్వం ప్రాథమిక విద్యను పూర్తిగా విస్మరిస్తుంది. ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర పోస్టులను భర్తీ చేయకపోవడం, పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్రలో భాగంగానే నిర్లక్ష్యానికి గురిచేస్తుంది. విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేసి పాఠశాలను మూసివేయాలని ప్రభుత్వం ఆలోచనలో ఉండటం సరైనది కాదు. విద్య అభివృద్ధికి కృషి చేయాలి.సమస్యలను పరిష్కరించాలి.

మూదం అరుణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు

అధ్వానంగా పాఠశాలలు



ప్రభుత్వ పాఠశాలలు అధ్వానంగా తయారయ్యాయి. టాయిలెట్స్ లేక, తాగునీరు లేక ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఉపాధ్యాయులు లేక విద్యా బోధన సరిగా లేకపోవడం బాధాకరం. ప్రభుత్వం, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, పేద విద్యార్థులకు అన్ని ఏర్పాట్లను చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

ఒరగంటి నారాయణ, విద్యార్థి తండ్రి

హోరెత్తుతున్న ఎన్నికల ప్రచారం

- ఓటర్లను ఆకట్టుకోవడానికి జోరుగా ప్రచారాలు
- మేనిఫెస్టోలను వివరిస్తూ ఎదుటి పార్టీపై విమర్శలు
- ఏ పార్టీ ప్రచారమైన భారీగా మహిళల తరలింపు
- జోరుగా వలసలు

నవతెలంగాణ-బోధన్

బోధన్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. నాయకులు, ఆయా రాజకీయ పార్టీల అభ్యర్థులు ఉదయం ఎనిమిది గంటలకు గ్రామాలలో ప్రచారం చేయడానికి సిద్ధమవుతున్నారు. గ్రామాలలో ముఖ్య కార్యకర్త ఇంటి వద్ద కానీ, పార్టీ ఆఫీసులో కానీ జనాలను సమీకరించి గ్రామాలలో ప్రచారాన్ని తీసుకెళుతున్నారు. రాజకీయ పార్టీలు వారు అమలు చేసే మేనిఫెస్టోను వివరిస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నికల ప్రచారానికి నాయకుల వెంట కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో ఉండేలా చూసుకుంటున్నారు. ప్రచారానికి వచ్చిన వారికి రోజుకు 200 నుంచి 300 రూపాయల వరకు డబ్బులు చెల్లిస్తున్నట్లు సమాచారం. దాంతో ప్రచారం అనగానే మహిళలు వెంటనే లీడర్ల వద్దకు చేరుకుంటున్నారు.

గత వారం రోజుల్లో నిర్వహించిన సాలూర మండలంలో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల ప్రచారానికి జనం భారీగా తరలివచ్చారు. దాంతో ఆయా పార్టీల అభ్యర్థులు తమదే విజయం అన్నట్లు దూసుకుపోతున్నారు. ప్రతి పార్టీకి జనం భారీ సంఖ్యలో హాజరవడంతో ఓటర్ల నాడి తెలవక అభ్యర్థులు టెన్షన్ పడుతున్నారు.

డిజిటల్ ప్రచారం..

బోధన్‌లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు పోటీపడి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ ప్రచారంలో భాగంగా తాము చెప్పబోయే అంశాలు, తమ ప్రభుత్వాలు అమలు చేసిన పథకాలు ప్రజలకు సులభంగా చేరడానికి డిజిటల్ ఎలక్ట్రానిక్ తెరలను ఉపయోగిస్తూ ప్రచారం చేపడుతున్నారు. గతంలో మైక్ ద్వారానే ప్రచారం చేసే అవకాశం ఉండేది. కానీ నేడు మారిన కాలానికి అనుగుణంగా డిజిటల్ రూపంలో ఎలక్ట్రానిక్ పరికరాలు రావడం డిజిటల్ తెరలను ఉపయోగించడంతో వీడియోల రూపంలో ఆయా పార్టీల ప్రచారం చేపడుతున్నారు. పాటలకు తగ్గట్టు వీడియోల రూపకల్పన చేయడంతో అవి జనాలను ఆకట్టుకుంటున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో డిజిటల్ తెరలపై నిర్వహిస్తున్న ప్రచారాలను స్థానికులు ఆసక్తిగా తిలకిస్తున్నారు. అంతేకాకుండా కళాబృందాల ద్వారా ప్రతి గ్రామంలో ప్రధాన కూడలిలో కళాకారులు వారి నృత్యాలు పాటలు ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నారు.



పార్టీలు మారడంలోనూ పోటీలే..

ఈ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బోధన్ నియోజకవర్గంలో మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక నేతలు ఆయా పార్టీల ప్రచారాలకు ఆకర్షితులై అందులో చేరుతున్నారు. దాంతో తమ పార్టీ నాయకుడు ఆ పార్టీలో ఎలా చేరారని వారితో మాట్లాడి తిరిగి తమ పార్టీలో చేర్చుకునేలా పోటీపడుతున్నారు. గత రెండు మూడు రోజులుగా పలు గ్రామాలలో కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి సమక్షంలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ సాలుర గ్రామానికి వెళ్లిన సందర్భంగా తిరిగి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దాంతో ఏ పార్టీ కార్యకర్త నాయకులు ఏ పార్టీలో చేరుతున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంది.

మద్యం పట్టివేత



మద్యం పట్టుకున్న పోలీసులు

నవతెలంగాణ-కామారెడ్డి

చిన్న మల్లారెడ్డి గ్రామంలో ఒక ఇంటిలో అక్రమంగా మద్యం ఉందని సమాచారం తెలియగానే దేవునిపల్లి ఎస్సై రాజు తన సిబ్బంది, ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించిన అధికారుల సహాయంతో చిన్న మల్లారెడ్డి గ్రామంలో తనిఖీ చేశారు. బాణాల చిన్న పెద్దులు అనే వ్యక్తి ఇంటిలో తనిఖీ చేయగా విస్కీ బాటిల్ 180 ఎంఎల్ గలవి మొత్తం 1656 బాటిళ్లు, మొత్తం 296 లీటర్లను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ.3,26,370 ఉంటుంది. ఈ మద్యం లక్ష్మి నరసింహా వైన్స్ నుంచి కొనుగోలు చేసినట్లుగా ప్రాథమికంగా తెలిపారు.

అక్రమ మద్యం నిల్వలకు పాల్పడితే చర్యలు : జిల్లా ఎస్పీ సింధు శర్మ..

రాష్ట్ర శాసనసభ ఎన్నికల వేళ మద్యాన్ని అక్రమంగా నిలువ ఉంచితే చర్యలు తప్పవని వాటిని సీజ్ చేయడమే కాకుండా వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు.

జుక్కల్ బాద్‌షా ఎవరో..?

- ముమ్మరంగా మూడు పార్టీల అభ్యర్థుల ప్రచారం
- పార్టీల్లోకి ప్రజల చేరికలు
- అంచనాకు అందని గెలుపోటమి



హన్మంత్ షిండే,



లక్ష్మీకాంతరావు,



అరుణాతారా

నవతెలంగాణ-మద్నూర్

కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంలో బాద్‌షా ఎవరో అభ్యర్థులకు అంచనాలు తెలియని పరిస్థితి నెలకొంది. జుక్కల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి ఈ మూడు పార్టీల అభ్యర్థులు ప్రచారం కోసం ఎక్కడికి వెళ్లినా జనాలు మూడు పార్టీల్లో చేరికలు ముమ్మరంగా కనిపిస్తున్నాయి. పార్టీల్లో ప్రజల చేరికలతో బాద్‌షా ఎవరనేది అంచనాలు తెలియని పరిస్థితి నెలకొంది.

జుక్కల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి హనుమంతు షిండే ముచ్చటగా మూడుసార్లు హ్యాట్రిక్ సాధించి.. నాలుగో సారి గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తోట లక్ష్మీకాంతరావు కొత్త అభ్యర్థిగా పోటీ చేస్తూ ముమ్మర ప్రచారం చేపడుతున్నారు. అదేవిధంగా బిజెపి పార్టీ అభ్యర్థి, జుక్కల్ మాజీ ఎమ్మెల్యే కుమారి అరుణాతారా గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారాలు చేపడుతున్నారు. ఈసారి జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఈ మూడు పార్టీల అభ్యర్థులు ఎక్కడికి వెళ్లినా అక్కడ ఆ నాయకులతో చేరికలు భారీగా జరుగుతున్నాయి. నియోజకవర్గ ప్రజలు ఏ గట్టునుంటారో అనే రీతిలో ఏ పార్టీ అభ్యర్థి ప్రచారానికి వస్తే ఆ పార్టీ అభ్యర్థి ఆధ్వర్యంలో చేరుతున్నారు. చేరికలను బట్టి చూస్తే జుక్కల్ బాద్‌షా ఎవరనే దానిపై గెలుపు అంచనాలు తారుమారుగానే కనిపిస్తున్నాయి. నేనంటే నేనే గెలుస్తానంటూ ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంతో ప్రచారం జోరుగా కొనసాగిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి హనుమంతు షిండే కెసిఆర్ హయాంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ముమ్మరంగా ప్రచారం చేపడుతున్నారు. మరోసారి కేసీఆర్ ప్రభుత్వానికి అధికారంలోకి తీసుకురావాలని నియోజకవర్గ ప్రజలను కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట లక్ష్మీకాంతరావు ఆ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టో ఆరు గ్యారెంటీ పథకాల గురించి ముమ్మరంగా ప్రచారాలు చేపడుతున్నారు. ఇక జుక్కల్ మాజీ ఎమ్మెల్యేగా తన హాయంలో చేపట్టిన అభివృద్ధిని.. ఇంతవరకు 20 ఏళ్లు గడిచినా ఎలాంటి అభివృద్ధి జరగలేదని అంశంపై బీజేపీ అభ్యర్థి కుమారి అరుణాతార ముమ్మర ప్రచారం చేస్తూ ప్రజల్లోకి వెళ్తున్నారు. ఈ ముగ్గురిలో గెలుపు ఎవరిదో అంచనా వేయలేని పరిస్థితి నెలకొంది. చివరికి ఈనెల 30న జరిగే ఎన్నికల పోలింగ్‌లో జుక్కల్ నియోజకవర్గ ప్రజల నాడి ఎవరి వైపు వెళ్తుందో డిసెంబర్ 3న జరిగే కౌంటింగ్ వరకు వేచి చూడవలసిందే.